శ్రీవారిని దర్శించుకున్న గవర్నర్

విశాలాంధ్ర - తిరుమల: గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి స్వాగతం పలకగా, ఆలయ అర్చకులు ఇస్తి కఫల్ స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకుని, వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు,దర్శనానంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తరువాత రంగనా యకుల మండపంలో గవర్నర్‌కు వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని, డైరీ, క్యాలెండర్ అందించారు.ఈ కార్యక్రమంలో సివిఎస్వో నరసింహకిషోర్, డెప్యూటీ ఈవోలు రమేష్‌బాబు, హరేంద్రనాథ్, విజివో బాలిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

8న గ్రూప్ 1 పరీక్ష

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఈనెల 8వ తేదీన గ్రూప్ 1 పరీక్ష నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ తెలిపారు. ఈ పరీక్షలకు మొత్తం2192 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని ఇందుకు నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ పరీక్ష లు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తదుపరి మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల వరకు జరుగుతాయన్నారు . ఇందుకోసం అని ఏర్పాటు చేశామని చిత్తూరు నగరం లోని విజయం డిగ్రీ కాలేజీ, సీతన్స్ ఇంజనీరింగ్ కాలేజీ, విజయం జూనియర్ కాలేజీ, అపోలో మెడికల్ కాలేజీలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద144 సెక్షన్ విధించినట్లు తెలిపారు.

విద్యా ప్రమాణాల పెంపునకు టీచర్ల కృషి చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్

విశాలాంధ్ర - తిరుపతి: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల స్థాయికి తగ్గట్లుగా విద్యా ప్రమాణాల సాధనకు ఉపాధ్యాయులు నూతన సంవత్సరంలో పునరంకితం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ కోరారు. తన కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల బలోపేతానికి నాడు నేడు, జగనన్న విద్యా కానుక, గోరుముద్ద వంటి పథకాలతో పాటు సాంకేతికంగా విద్యను అభ్యసించడానికి ఎనిమిదో తరగతి విద్యార్థులందరికీ విలువైన ట్యాబులను పంపిణీ చేసిందన్నారు. రానున్న పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నూతన తిరుపతి జిల్లా మెరుగైన స్థానం పొందడానికి ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎస్టియు ఎల్లప్పుడు ముందంజ ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు టి.శ్రీనివాసులు,బి మునికృష్ణ నాయుడు,జి నాగేశ్వరావు, కే ధనంజయ నాయుడు, సిహెచ్ చింఛరత్నం, జి మురళి, వేణుగోపాల్, రేణుకా దేవి, మురళీకృష్ణ, వాసులు ,రామాంజనేయులు,హరిబాబు,మధు,సుధాకర్, దేవేంద్ర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ఎస్.వి. వైద్య కళాశాల వృద్ధుల వార్డు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : ప్రభుత్వ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ కుమార్ సూచనల మేరకు ఈరోజు తిరుపతిలో ఎస్. వి .ఆర్. ఆర్. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్/ ఎస్ వి వైద్య కళాశాల లో 30 పడకల (20 మంది పురుషులు మరియు 10 మంది స్త్రీలు) వృద్ధుల వార్డును ప్రారంభించిన రిటైర్డ్ ఎస్ . వి .వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్ శ్రీధర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జనరల్ మెడిసిన్ 2010 నుండి వృద్ధుల జనాభాకు ప్రత్యేక ఔట్ పేషెంట్ క్లినిక్‌ల రూపంలో సేవలను అందిస్తోంది. రోజుకు 60-80 మంది రోగుల సంఖ్య తో, డిపార్ట్‌మెంట్ ఇంటర్నేషనల్ మరియు ఒక సౌత్ జోన్ కాన్ఫరెన్స్ (ఏజింగ్ అండ్ హెల్త్ కాంగ్రెస్) కూడా నిర్వహించింది. 7 - 8 తేదీ ల లో 2012 మరియు 2 తేదీలలో అక్టోబర్, 2017న). డిపార్ట్‌మెంట్‌లో ఫెలోషిప్‌లు మరియు స్పెషాలిటీ ట్రైనింగ్‌తో కూడిన అధ్యాపకులు వృద్ధుల సంరక్షణ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖ నుండి రాష్ట్ర స్థాయి శిక్షకులుగా ఉన్నారు. దీనికి తోడు తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్ అనుమతి మరియు సూచనలతో టిటిడి (కరునాధామం) నిర్వహిస్తున్న 40 పడకల వృద్ధాశ్రమానికి డిపార్ట్‌మెంట్ ఇప్పటికే సేవలను విస్తరిస్తోంది. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ విభాగ అధిపతి డాక్టర్ మునీశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎస్. వి. వైద్య కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్ శ్రీధర్, ఈ వార్డును ప్రారంభిస్తూ వయోవృద్ధుల వార్డు ఎంతైనా అవసరం ఉందని అన్నారు .ఈసందర్భంగాయుజి.పిజి, విద్యార్థులను ఉద్దేశించి వయోవృద్ధుల ఆరోగ్యాన్ని మనం సంరక్షించినట్లయితే మన యొక్క వైద్య వృత్తిని మనం గౌరవించుకుంటూ వయోవృద్ధులకు మెరుగైన వైద్యం అందించడంలో ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈరోజు 30 బెడ్లతో ప్రారంభించి, రాబోవు రోజుల్లో వంద 100 బెడ్లు వరకు పెరిగినట్లయితే మనము పీజీ వైద్య సీట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకురావడానికి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, వైస్ ప్రిన్సిపాల్ అడ్మిన్ డాక్టర్ వెంకట్, రుయా హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిటెంటెడ్ డాక్టర్ సురేశ్వర్ రెడ్డి, డాక్టర్ గంటా శ్రీనివాస్, డాక్టర్ నాగేశ్వరరావు, రుయా హాస్పిటల్ అడ్మిన్ ఉమామహేశ్వరరావు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి. ఆర్. ఓ .వీర కిరణ్ పాల్గొన్నారు.

హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అచ్యుతాష్టకం , విష్ణు సహస్రనామ స్తోత్రం కంఠస్థ పోటీలు

విశాలాంధ్ర - తిరుపతి: నగరం లోని విద్యార్థినీ, విద్యార్థులకు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అచ్యుతాష్టకం , విష్ణు సహస్రనామ స్తోత్రం కంఠస్థ పోటీలు నిర్వహించ నున్నారు. ఫిబ్రవరి 1 వతేదీ ఉదయం 9 గంటలకు తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ఈ పోటీలు జరుగుతాయి.పదేళ్ళ లోపు విద్యార్థినీ, విద్యార్థులకు "అచ్యుతాష్టకం" పై నిర్వహిస్తారు. 10 నుంచి 15 ఏళ్ళ లోపు వయసు గల విద్యార్థినీ, విద్యార్థులకు "విష్ణు సహస్రనామ స్తోత్రం" మీద పోటీలు జరుగుతాయి. ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 9 గంటలకు అన్నమాచార్య కళామందిరంలో హాజరై పేర్లు నమోదు చేయించుకోవాలి. విజేతలకు అదే రోజు అక్కడే బహుమతులు ప్రదానం చేస్తారు. మరిన్ని వివరాలకు 9676615643 మొబైల్ నంబర్ లో కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 5 నాలుగేళ్లు పూర్తి

విశాలాంధ్ర - ఏర్పేడు : మండలంలోని వికృతమాల గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 5 తేదీకి గురువారంతో నాలుగేళ్లు పూర్తి అయినట్టు కావేరి శ్రీనివాసులు, ఐతేపల్లి గురునాథంలు.తెలిపారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంకు వారిద్దరూ కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ సేవా సంస్థ వ్యవస్థాపకుడు ఐతేపల్లి గురునాథం మాట్లాడుతూ 2019 వ సంవత్సరం జనవరి 5వ తేదీన జడ్పిటిసి కావేరి తిరుమ లయ్య,తాను కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.ఈ విగ్రహం ప్రారంభించడానికి నాడు జూపూడి ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి వారి చేతుల మీదుగా ప్రారంభించామన్నారు. గత పాలకులు ఇక్కడ అంబేద్కర్ విగ్రహం పెట్టనీయకుండా కొంత మంది అనేక ఇబ్బం దులు పెట్టారని విచారంవ్యక్తం చేశారు. ఎంతో ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ విగ్రహానికి నాలుగు సంవత్సరాల పూర్తయిందని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో నడిచి అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.

జీ తెలుగులో బింబిసార, సరికొత్త సీరియల్ చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి

విశాలాంధ్ర - తిరుపతి : అద్భుతమైన సీరియల్స్, సూపర్ హిట్ సినిమాలతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునే జీ తెలుగు ఇప్పుడు కొత్త ఏడాది 2023లో కూడా ఆడియన్స్ కి అద్భుతమైన ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చేందుకు సిద్ధమైందని ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. ఇందుకోసం ఓ సరికొత్త సీరియల్ని ప్రారంభిస్తోందని, అలాగే సూపర్ హిట్ సినిమా బింబిసారను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ప్రసారం చేయబోతోందన్నారు. ఈ సినిమాను జనవరి 8, 2023 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తోందన్నారు. కల్యాణ్ రామ్, కేథరిన్ థ్రెసా హీరో హీరోయిన్లుగా నటించరన్నారు. అలాగే మహి గౌతమి, రాఘవేంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ ను ప్రారంభిస్తున్నామని, ఈ సీరియల్ జనవరి 9 సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2.30లకు ప్రసారం అవుతుందన్నారు. ఈ రెండింటితో కొత్త ఏడాది మొదటి వారంలోనే ప్రేక్షకుల కోసం అద్భుతమైన వినోదాన్ని జీ తెలుగు సిద్ధం చేసిందని చెప్పారు.

బాల్య వివాహాలతో ఆడపిల్లల భవిష్యత్తుకు అంధకారం

- ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: బాల్య వివాహాలతో ఆడపిల్లల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఏర్పేడు మండలం కృష్ణగిరికాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఆడపిల్లల భవిష్యత్తు బాల్య వివాహాల వల్ల నాశనం అవుతోందన్నారు. దీనిని అరికట్టవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు.. పేదరికం, నిరక్షరాస్యత వలన యుక్త వయస్సు రాకనే వారి పిల్లలకు వివాహాలు చేయడం జరుగుతోందన్నారు. దీని వలన వారి భవిష్యత్తు నాశనం కావడంతో పాటు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏర్పేడు మండలం కృష్ణగిరి కాలనీకి చెందిన శైలజకు 14 ఏళ్ల వయస్సులో తనకన్నా 15 ఏళ్లు పెద్ద వయస్సు ఉన్న అతనితో పెళ్లి చేశారు. పెళ్లి అయిన ఏడాదికి ఆడపిల్ల జన్మించింది. అప్పటి నుంచి శైలజకు కష్టాలు ప్రారంభమయ్యాయి. రెండవసారి కూడా ఆడపిల్ల జన్మించిందని తీవ్రంగా వేదించి ఇంటి నుంచి గెంటివేశారు. వారి వేధింపులకు శైలజ తీవ్ర అనారోగ్యం బారినపడి తల్లి వద్దకు చేరినది. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో శైలజ తన స్వీయ అనుభవాలను, బాల్య వివాహం వలన తనకు జరిగిన ఇబ్బందులను తెలియచేసింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కొమ్మినేని శ్రీనివాసరావు తిరుపతికి వచ్చిన సందర్భంగా కృష్ణగిరి కాలనీని సందర్శించి శైలజను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శైలజ ధైర్యంగా ముందుకు వచ్చి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అందరికీ అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అలాగే శ్రీకాళహస్తి, ఏర్పేడు, రేణిగుంట మండలాలలో బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్న ప్రగతి సంస్థ సిబ్బందిని అభినందించారు. సంస్థ డైరెక్టర్ కేవీ రమణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సిబ్బంది జయలక్ష్మి, సుమలత పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించడం శుభ పరిణామం

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డీఎస్పీ జానకిరామ్

విశాలాంధ్ర - గూడూరు : స్వచ్ఛంద సంస్థలు క్రీడలను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం మంచి పరిణామమని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డీఎస్పీ జానకిరామ్ అన్నారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని జీఎస్. రాయులు మున్సిపల్ ఉన్నత పాఠశాలకు పట్టణానికి చెందిన ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెబ్ డీఎస్పీ జానకిరామ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థ అందించిన క్రీడా సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ఇదే తరహాలో క్రీడలను ప్రోత్సహించేందుకు మరింత ఉత్సాహంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ విజయ్ కుమార్, ప్రగతి సేవా సంస్థ నిర్వాహకులు చంద్రశేఖర్, సంస్థ సభ్యులు, హెచ్ఎం మునవ్వర్ బాష, ఉపాధ్యాయులు బాబ్జీ, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రతిపక్షాల గొంతు నొక్కడమే జీఓనెం.1 ఉద్దేశ్యం: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి చట్టాన్ని జీఓ నెంబర్ 1 గా ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్అన్నారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి జీఓ నెంబర్ 1 ప్రతులను అంబేద్కర్ కు అందజేసి నిరసన వ్యక్తం చేశారు .ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెంబర్ 1 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ ప్రతులను తెలుగుదేశం పార్టీ నాయకులు చింపివేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, చెంచురామయ్య, నరసింహులు, పిల్లెళ్ల శ్రీనివాసులు, పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి లక్ష్యం అవసరం: డాక్టర్ చంద్రప్ప

విశాలాంధ్ర-తొట్టంబేడు: భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలంటే ప్రతి విద్యార్థికి లక్ష్యం అవసరమని మోటివేషనల్ స్పీకరు డాక్టర్ చంద్రప్ప చెప్పారు. తొట్టంబేడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం వే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పైడి అంకయ్య, మాజీ ప్రిన్సిపాల్ శ్రీరాములు ఆధ్వర్యంలో విజయ సోపాన యాత్ర లో భాగంగా గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు తమ ఉన్నత చదువులపై అవగాహన లేకుండా తెలిసో తెలియక వారు ఎంచుకున్న గమ్యాన్ని చేరలేకపోతున్నారనే ఉద్దేశంతో ప్రతి ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు చదు వులపై అవగాహన కల్పించి... వారి మేధా శక్తిని పెంపొందించే విధంగా మోటివేషన్ తరగతులు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ చంద్రప్ప పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో ఉత్తేజం నింపారు. విద్యార్థి దశలో పట్టుదలతో ఏదైనా సాధించాలనే ప్రయత్నిస్తే వారికి విజయం చేకూరుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని... అది తాను సాధించగలననే పట్టుదలతో ప్రయత్నిస్తే తప్పకుండా వారు విజయ శిఖరాలను అందుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా 10000 రూపాయలను తక్షణ సహాయం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో మన్నారు పో లురికి చెందిన న్యూ కాలనీ సచివాలయ పరిధిలో 14 వార్డ్ కి సంబంధించిన కన్నెల రత్నయ్య (39సం) ఈరోజు ఉదయం 6 గంటల సమయంలో గుండెపోటుతో మరణించారు. వీరు ఎస్టి కులానికి చెందిన నిరుపేదలు. ఈ విషయం వాలంటీర్ బాలకృష్ణ ద్వారా తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ మహేష్ మున్సిపల్ కమిషనర్ ఎం నరేంద్ర కుమార్ కి సమాచారం అందించారు వెంటనే స్పందించిన కమిషనర్ సచివాలయ సిబ్బందికి సమాచారం తెలియజేయడంతో రెండు గంటల వ్యవధిలోనే బీమా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి లక్ష రూపాయలకు గాను పదివేల రూపాయలను తక్షణ సహాయం కింద నామినీగా ఉన్న రత్నయ్య భార్య కన్నెల చెంగమ్మకు స్థానిక నాయకులు రాష్ట్ర పూసల బలిజ డైరెక్టర్ తుపాకుల ప్రసాద్ , మాజీ చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డు మెంబర్ గోగుల తిరుపాల్ , స్థానిక కౌన్సిలర్ బందుల మహేష్ ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సంక్షేమ కార్యదర్శి పురిని కృష్ణయ్య మరియు వాలంటీర్ మూగ బాలకృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు

మృతుల కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

విశాలాంధ్ర-తొట్టంబేడు: మృతుల కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం చేసి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తొట్టంబేడు మండలం చియ్యవరంకు చెందిన గ్రామంకి చెందిన ఇ. వెంకటయ్య అనారోగ్యంతో మరణించారు. ఈయన ఆకస్మిక మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గురువారం ఆయన కుటుంబ సభ్యులని పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా మృతుని కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు రఘురాం, సుబ్రహ్మణ్యం, వేమాలయ్య, అలంకారయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ధిక్కారానికి పాల్పడితే చర్యలు తప్పవు

"గడప గడపకు మన ప్రభుత్వం"తో ఎమ్మెల్యేలకు చక్కటి గ్రాఫ్

ప్రజలతో మమేకమవుతూ.. సమస్యల పరిష్కారానికి కృషి : మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పార్టీ దిక్కారానికి, వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని మాజీ మంత్రి, తిరుపతి జిల్లా రీజనల్ కొఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసుల్ రెడ్డి స్పష్టం చేశారు. దిక్కార స్వరం మితిమీరితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి స్థానంలో నియోజకవర్గ కో - ఆర్డినేటర్ గా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి పార్టీ అధిష్టానం పూర్తి బాధ్యతలు అప్పగించిందని గుర్తు చేశారు. తిరుపతి వేదికగా గురువారం వైఎస్ఆర్సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సమావేశం నిర్వహించారు. పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ హెూదాలో బాలినేని శ్రీనివాసుల్ రెడ్డి, మంత్రి ఆర్.కే. రోజా, తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ బల్లి చక్రవర్తి, ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి(తిరుపతి), చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి(చంద్రగిరి), బియ్యపు మధుసూదన్ రెడ్డి(శ్రీ కాళహస్తి), కిలివేటి సంజీవయ్య(సూళ్లూరుపేట), కోనేటి ఆదిమూలం(సత్యవేడు), వరప్రసాద్ (గూడూరు)తో పాటు పార్టీ పరిశీలకులు హాజరయ్యారు.ముందుగా బాలినేని, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలు, పరిశీలకులతో సమావేశమయ్యారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన పటిష్ట చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యే అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలో ఈ నెల 6వ తేదీ సత్యవేడు, 7వ తేదీ గూడూరు, 8వ తేదీ సూళూరుపేటలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యక ర్తలతో సమావేశం నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. కార్యకర్తలకు అండగా ఉంటా మనే భరోసా కల్పించే దిశగా సంకల్పించాలని దిశా నిర్దేశం చేశారు.

అనంతరం మాజీ మంత్రి బాలినేని మీడియాతో మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో ఏ ఒక్క స్థానం కోల్పోకుండా క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అన్ని స్థానాల్లో విజయపతాకం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్టీ బలోపేతానికి సంకల్పిస్తామన్నారు. ఎమ్మెల్యేలకు అండగా నియోజకవర్గాలకు పరిశీలకులను నియామకం చేపట్టినట్లు వెల్లడించారు. పార్టీ లో సంస్థాగతంగా ఎక్కడ ఏ లోపం ఉన్నా.. వెంటనే వాటిని సరిదిద్దుకోవడానికి పరిశీలకులు కృషి చేస్తారన్నారు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో చేపడుతున్న "గడగడపకు మన ప్రభుత్వం" కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోం దన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేల గ్రాఫ్ మరింత పెరిగిందన్నారు. ప్రజలతో మమేకమవుతూ.. సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తోందన్నారు. తాను రీజనల్ కో -ఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్న కడప, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు సంబంధించి పార్టీ అధ్యక్షులుతో కలసి ప్రతి నెల సమన్వయ సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పర్యటిస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

రాజకీయాలకు అతీతంగా అర్హులకు పెన్షన్ల పంపిణీ: మంత్రి

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ పరిధిలో ఎంపీడీవో కార్యాలయం ముందు జగనన్న ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైనవారికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా తెలిపారు.పుత్తూరు ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పుత్తూరు రూరల్ మరియు మునిసిపాలిటీ లకు చెందిన వైస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం సందర్భంగా గురువారం జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు.నూతన సంవత్సరం రోజున అందరూ సంతోషంగా సంబరాలు చేసుకోవాలని ఈ పెన్షన్ల సంబరాలు ఒకటో తేదీ నుచి పెట్టారని చెప్పారు. మహాత్మాగాంధి కోరుకున్నట్లు గ్రామ స్వారాజ్యాన్ని ప్రజల వద్దకే పరిపాలన రావాలని ప్రజలకష్టాలను వారి ఇంటి వద్దనే పరిష్కరించాలని గొప్ప ఆలోచన తో సచివాలయ వ్యవస్థ ను తీసుకు రావడమే కాకుండా ప్రతి 50 ఇళ్లకు వాలంటీర్స్ ను పెట్టారని తెలిపారు. పుత్తూరు మున్సిపాలిటీ లో మొత్తం పెన్షన్స్ 5854 ల కు 1.65 కోట్లు రూపాయలు, కొత్తగా మంజూరైన పెన్షన్ లు 135కు మొత్తం 3,71,250 రూపాయలు మరియు పుత్తూరు రూరల్ లో పాత పెన్షన్స్ 3752 లకు 1,02,10,000 రూపాయలు కాగా కొత్తగా మంజూరైన పెన్షన్స్ 101 లకు 2,90,000 రూపాయలతో మొత్తం పెన్షన్స్ 3853 లకు 1,05,00,000 రూపాయలు వినియోగిస్తున్నారని వివరించారు.ఈ సమావేశం లో డీ ఆర్ డీ ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి, మేప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమ్మ, పుత్తూరు మునిసిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి చైర్మన్, ఎంపీపీ వైస్ చైర్మన్ లు వైస్ ఎంపీపీ లు కౌన్సిల్లర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు మున్సిపల్ కమీషనర్ ఎంపిడిఓ తహసీల్దార్ రాష్ట్ర డైరెక్టర్లు కమిటీ చైర్మన్లు సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మండల అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ సిబ్బందికి న్యాయం చేయండి



- మంత్రివర్యులకు మరియు ఎమ్మెల్యేకి వినతి పత్రం

విశాలాంధ్ర - ఐరాల : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి నీ కలిసి వినతి పత్రం అందజేసిన కాణిపాకం దేవస్థానం నందు పని చేయు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, విషయము సదురు దేవస్థానం నందు పనిచేయు అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను నూతనంగా టెండర్లను ఆహ్వానించి వారి ద్వారా పనిచేయుటకు ఏర్పాట్లు చేయుచున్నారు, దేవస్థానం నందు గత సుమారు 18 సంవత్సరాలుగా 86 మంది అతి తక్కువ జీతం ఇచ్చు సమయం నుండి ఇప్పటివరకు కష్టపడి అధికారుల సూచన మేరకు పనిచేయుచు ఆలయ అభివృద్ధిలో సహాయ సహకారాలతో పనిచేస్తున్నాము, ఇప్పుడు ఉన్నట్టుండి ఏజెన్సీల ద్వారా పనిచేయుటకు ఏర్పాటు చేస్తున్నారు, కావున రాష్ట్ర మంత్రివర్యులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి వెంటనే సదరు అధికారులతో మాట్లాడి ఏజెన్సీలకు అప్పగిస్తే ఉద్యోగుల భద్రత ఉండదని ఇప్పుడు ఎలా జరుగుతుందో అలాగే కొనసాగించాలని చెప్పారని అవుట్సోర్సింగ్ సిబ్బంది అన్నారు. తరువాత వేదగిరి వారి పల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉన్న పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబుని కలిశారు. శాసనసభ్యులు వారికి కూడా సదరు విషయాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే ఎమ్మెస్‌బాబుచే కొత్త పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - ఐరాల : పూతలపట్టు మండలానికి నూతనంగా మంజూరైన 282 పింఛన్లు తేనేపల్లి సచివాలయంలో గురువారం ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 2023 నుండి పూతలపట్టు మండలంలో 8236 లబ్ధిదారులకి రెండు కోట్ల 19 లక్షల 61 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గం లో46.919 మంది లబ్ధిదారులకి 12 కోట్ల 49 లక్షలు ప్రతినెల ప్రభుత్వం అందించనున్నది. గతంలో పరిపాలించిన పాలకులు 1000 రూపాయలకు మించి పింఛను ఇవ్వలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చెప్పిన ప్రకారం పింఛను పెంచుతూ పోతున్నారని లబ్ధిదారులందరూ దీన్ని దృష్టిలో పెట్టుకొని జగన్మోహన్ రెడ్డిని మరో మారు సీఎం చేసే బాధ్యత మనపై ఉందని ఆయన తెలిపారు. దేశంలోని ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలోని జరుగుతున్నాయని. కరోనా సమయంలో కూడా ఉద్యోగస్తులకు జీతాలు ఆలస్యంగా ఇచ్చిన పింఛన్ మాత్రం ఒకటో తేదీని అందిస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి జడ్పిటిసి దేవిక. పెనుగొండ వైసీపీ పరిశీలకులు , సీనియర్ నాయకులు తలుపులు బాబు రెడ్డి. సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి. సర్పంచులు రాధా. చిట్టెమ్మ. ఎమ్మెస్ మనీ. మాస్లామని. రామ తులసి. సుధారాణి. భాస్కర్ నాయుడు. ప్రవీణ్ కుమార్. పద్మజారాణి ఎంపీటీసీలు ద్వారకనాథ్ రెడ్డి. యతీష్. రాణమ్మ. చైతన్య రెడ్డి. సిద్ధారెడ్డి. సింగల్ విండో అధ్యక్షులు దొరస్వామి రెడ్డి. జయచంద్ర రెడ్డి. ఏం పి డి ఓ గౌరీ. తాసిల్దార్ విజయభాస్కర్. ఈవోపీఆర్డి సుశీల. వైసిపి నాయకులు రాజారత్నం రెడ్డి. నందయ్య. సుధాకర్ రెడ్డి. అమర్నాథరెడ్డి లోకేశ్వర్ రెడ్డి రవి నాయుడు నారాయణరెడ్డి రామ్మూర్తి బాలాజీ షణ్ముఖం నాగరాజు రాజేంద్రయ్య సచివాలయం కన్వీనర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

వైఎస్సార్ పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: మండలంలోని కాటప్పగారిపల్లె సచివాలయ పరిధిలోని ఎద్దుల వారి పల్లి సచివాలయంలో వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీలలో భాగంగా నూతనంగా మంజూరైన పెన్షన్ దారులకు గురువారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ సీనియర్ లీడర్ మాజీ సర్పంచ్ పాళ్యం చిరంజీవి మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పెన్షన్లు పెంచి అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. కల్లూరుపల్లి ఎంపీటీసీ స్వాతి కమలాపతిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గంటల తరబడి, ఎండలో నిల్చుని పెన్షన్లు తీసుకునే వారని ప్రస్తుతం వాలంటరీ వ్యవస్థ ద్వారా వారి ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్ల మంజూరు చేస్తున్నారని చెప్పారు.గతంలో ముఖ్యమంత్రి చెప్పిన విధంగా, 2024 సంవత్సరం జనవరి కల్లా 3000 రూపాయలు పెన్షన్ అందిస్తామని చెప్పిన మాటకు కట్టుబడి మంచి కార్యక్రమాలతో ముందుకు వెళుతున్నారని కష్టాల్లో ఉన్న ప్రజలకు ధైర్యం నింపుతున్నారని జగన్ ఉన్నంతవరకు మీరు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కాటప్ప గారి పల్లి పంచాయతీ సర్పంచ్ జి. బాలాజీ, కల్లూరువల్లి పంచాయతీ సర్పంచ్ బాలాజీ, వైస్ సర్పంచి భారతి, పంచాయతీ కార్యదర్శి కుమార్, సోషల్ వెల్ఫేర్ అన్నపూర్ణ, నాయకులు చాముండి, ఆర్. వెంకటేష్, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో ఓటర్ల ముసాయిదా జాబితాను గురువారం జిల్లా కలెక్టర్ హరి నారాయణ విడుదల చేశారు. జిల్లాలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం1543730 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు765833 మంది ,మహిళలు777784 మంది, ఇతరులు113 మంది ఉన్నట్లు వివరించారు. జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గంలో236009 మందిఓటర్లు,నగిరిలో204077,గంగాధర్‌నెల్లూరులో204363,చిత్తూరులో200429,పూతలపట్టులో218741, పలమనేర్ లో259231, కుప్పం నియోజకవర్గం లో220880 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ పిలుపు



విశాలాంధ్ర - తిరుపతి: భవన నిర్మాణ కార్మికుల సమస్యల పైన ఈరోజు ఉదయం 11 గంటలకి ఆఫీసులో కార్మికుల సమస్యల పైన శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఈ మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ బోర్డు నుండి ఎటువంటి సదుపాయాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు 2018 నుండి ఒక క్లైమేస్ కూడా రిలీజ్ చేయాలని తదితర అంశాల పైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇతర సంక్షేమ పథకాలకు భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు స్కీం నుండి కోట్లాది రూపాయలు దొడ్డి దారిన దారి మల్లించుకుని జీవో నెంబర్ 17 చూపించి సంక్షేమ బోర్డు నిధులు దారుమల్లించుకోవడం జరిగింది. ఆ డబ్బులను వెంటనే సంక్షేమ బోర్డు కు జమ చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని అలాగే భవన నిర్మాణ కార్మికులకు పట్టణ ప్రాంతాలు ఇంటి బాడుగులు పిల్లల ఫీజులు కుటుంబాల జరగా ఇబ్బందులు పడుతున్నారు వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని 2018 నుండి పెండింగ్లో ఉన్న క్లైయిమ్స్ అనే రిలీజ్ చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతున్నది. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కే కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు ఓ పక్కన ఇసుక లేక సిమెంటు స్టీలు విపరీతంగా పెరిగిపోయింది కన్స్ట్రక్షన్ ఫీల్డ్ కుదేలైపోవడంతో పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు అలాగే అడ్డాల వద్ద షెల్టర్లు టాయిలెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వదిలి భవన నిర్మాణ కార్మికుల ఆదుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని చెరుస్తున్నాం ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీరాములు శ్రీనివాసులు హరిబాబు రవి కార్తీక్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మా సత్తా చూపిస్తాం

- వైసిపికి లేని ఆంక్షలు, చట్టాలు మనకే ఎందుకు వర్తిస్తాయి : చంద్రబాబు

విశాలాంధ్ర -కుప్పం: చంద్రబాబు మూడు రోజుల పర్యటనలో మొదటి రోజు టెన్షన్, టెన్షన్ గా ఉద్రిక్త వాతావరణంతోనే కొనసాగింది. రెండో రోజు పర్యటనలో చంద్రబాబు పూర్తిగా పార్టీ క్యాడర్ కు ధైర్యాన్ని నింపే కార్యక్రమంలో నిమగ్నం అయ్యారు. కుప్పం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఎం ఎం మహల్, కె.వి.ఆర్ మహల్ లకు నడుచుకుంటూ వెళ్ళి ఎం ఎం మహల్, కెవిఆర్ మహల్ లలో కార్యకర్తల సమా వేశాల్లో పాల్గొన్నారు. కుప్పం నియోజకవర్గ నాలుగు మండలాలు కుప్పం గుడిపల్లి శాంతిపురం రామకు ప్పంతో పాటు కుప్పం మున్సిపాలిటీ కార్యకర్తలతో మమేకం అయ్యారు. పార్టీ బలోపేతానికి కృషి చేయా లని తెలుగు తమ్ముళ్ళను కోరారు. జగన్ రెడ్డి పరబుత్వం చేస్తున్న అరాచకాలకు చెక్ పెట్టే సమయం రాబోతోందని, ఎవ్వరూ అధైర్య పడవద్దు అని పార్టీ శ్రేణులకు హితవు పలికారు. ముప్పై ఐదు సంవ త్సరాలుగా కేసులు పెట్టలేదు వైయస్సార్ కూడా నాపై కేసులు పెట్టలేదు. ఒక పిచ్చోడు, మా పార్టీ నేతలు , కార్యకర్తలపై సైకో కేసులు పెట్టిస్తున్నాడు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఫెయిల్యూర్ సీఎం, రాష్ట్రానికి అత్యవసర పాలన అవసరం వుందన్నారు. కుప్పం పార్టీ కార్యకర్తల శిక్షణ శిబిరంలో పాల్గొన్న చంద్రబాబు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, సభ్యత్వ నమోదు, ఓటరు వెరిఫికేషన్ వంటి అంశాలపై సమీక్ష చేశారు. జగన్ పాలనపై వైసిపిలోనే వ్యతిరేకత వ్యక్తం అవుతుంది అని, వైసిపి ఎమ్మె ల్యేలు ఇప్పటికే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు అని, మరోవైపు తెలుగు దేశం పార్టీ మీటింగ్ లకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుంది అని, అందుకే జగన్ ఫ్రస్టేషన్ లో ఉన్నారు. దీంతో పోలీ సులతో అడ్డుకుంటున్నాడు, కేసులు పెడుతున్నాడన్నారు. చీకటి చట్టాలు తెచ్చి మనల్ని అడ్డుకుంటు న్నారు. వైసిపికి లేని ఆంక్షలు, చట్టాలు మనకే ఎందుకు వర్తిస్తాయి అని జగన్ రెడ్డి ప్రతిపక్షాలపై కేసుల రుచి మరిగాడు. దీన్ని దీటుగా అందరం కలసి ఎదుర్కొందాం అని కార్యకర్తలతో అన్నారు. కుప్పం లో కేసులతో కర్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసే కుట్ర చేస్తున్నారు. ఏం అధైర్య పడవద్దు అని, జగన్ లాంటి సైకోలతో యుద్ధం చేసే క్యాడర్ కు మద్దతుగా నిలుద్దాం అని పిలుపునిచ్చారు. ఏది ఏమైనా చంద్రబాబు రెండో రోజు పర్యటన ప్రశాంతంగా ముగిసింది. మూడో రోజు పర్యటనలో భాగంగా నేడు చంద్రబాబు గుడిపల్లి మండలం గుడిపల్లి రైల్వే స్టేషన్ క్రాస్, చిన్న గొల్లపల్లి కోడి గాని పల్లి మాలవాని కొత్తూరు, సంఘనపల్లి గ్రామాల్లో పర్యటించనున్నారు.

తెలుగు తమ్ముళ్లను చంద్రబాబు పరామర్శ: కే.సి హాస్పిటల్ నందు మొదటిరోజు పర్యటన లో పోలీసులకు తెదేపా కార్యకర్తలకు మధ్య జరిగిన ఘర్షణ, లాఠీచార్జిలో గాయపడి చికిత్స పొందుతున్న తెలుగు తమ్ముళ్లను తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పరామర్శించారు. గాయాలు పాలైన తెలుగు తమ్ముళ్లతో మాట్లాడుతూ ఏం అధైర్య పడవద్దని వారికి చెప్పారు.

జీ. ఓ .1ని రద్దు చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర - చిత్తూరు : రాష్ట్రం ప్రభుత్వం విడుదల చేసిన జీవో 1 కి వ్యతిరేకంగా భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో చిత్తూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి వి.సీ .గోపీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోఅధికారంలోకి ఉన్న వైఎస్ఆర్సిపి ప్రభు త్వం జగన్మోహన్ రెడ్డి ఒక అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిగత మూడున్నర సంవత్స రాలలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయకపోగా ప్రభుత్వం అవల ంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్లితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాలు తెలు స్తుందని ఉద్దేశంతో ప్రతిపక్ష పార్టీలు గొంతు నొక్కడానికి చీకటి జీవోలు తీసుకొచ్చిందని తీవ్రంగా విమర్శించారు రాష్ట్రంలోని ప్రజలు, రైతులు, యువకులు ,విద్యార్థులు, మహిళలు, కార్మికుల ఇబ్బందులను కూడ చెప్పే హక్కు కూడా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని ఘాటుగా విమర్శించారు భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఇలాంటి చర్యలు చేపట్టలేదని ఎద్దేవా చేశారు.వెంటనే ప్రభుత్వం విడుదల చేసిన జి. ఓ 1 ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమై క్య నాయకులు .విజయ గౌరీ మాట్లాడుతూ అక్క చెల్లెమ్మలకు మంచి చేస్తామని, ఒకసారి నాకు అవకాశం ఇవ్వండి అని ఎన్నికలలో చెప్పి మహిళా ఓట్లతో అధికారంలోకి వచ్చి మహిళలు సమా వేశాలు, సభలు పెట్టుకో వడానికి,సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేయకూడదని చీకటి జీవోలు ఇవ్వడం దుర్మార్గం అన్నారు.నిరసన కార్యక్రమంలో సిపిఐ కౌన్సిల్ సభ్యులు కే.మణి మహిళా సమైక్య సమైక్య నాయకులు ఎస్. జయలక్ష్మి , బి .కుమారి ,వి.కోమల ,సిపిఐ కౌన్సిల్ సభ్యులు హెచ్ .బాలాజీ రావు, పి.గజేంద్రబాబు, కె. నాగరాజ, బి. మునిస్వామి, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మకి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చిత్తూరు : తెలుగు దేశం పార్టీ ఎస్.సి.సెల్ దళిత నాయకుడు ,పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన వ్యక్తి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా మాట్లాడే వ్యక్తి కీర్తి శేషులు శ్రీనివాసులు గారి ఆకస్మిక మరణం తెలు గు దేశం పార్టీకి తీరని లోటు శ్రీనివాసులు గారి కుటుం బాన్ని పరామర్శించి వారికి 20,000 రూపాయలు తన వంతుగా పిల్లల చదువులకోసం ఆర్థిక సహాయం చేసిన చిత్తూరు పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కార్జాల అరుణ గారు వారితో పాటు చిత్తూరు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు గారు కార్వేటినగరం మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చెంగల రాయ్ యాదవ్ గారు పాల్గొన్నారు.

జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర- నగిరి: రాష్ట్రంలో రోడ్ షో , బహిరంగ సభలను ప్రదర్శన ర్యాలీలను నిషేది స్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలి - సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్ నగిరి సిపిఐ పార్టీ నాయకుల భాష ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియపరచడం జరిగింది, ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి మాట్లాడుతూ ప్రాథమిక హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగం కల్పించిన హక్కులను నిషేధించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటిని తీసుకొని రావడం జరిగింది దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలను పైన ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే దానికి ప్రజ ల్ని రాజకీయంగా చైతన్య పరచడానికి సమావేశాలు రోడ్షాలు జరుగుతున్నాయి,కానీ మొన్న జరిగిన గుంటూరు, కందుకూరు, సభలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారు దిగ్భ్రా ంతి కలిగించే విషయం. దీనిని ఎవరు సమర్థించరు. కానీ అక్కడ జరిగిన సంఘటనలో పూర్తిగా విచారించి దానికి బాధ్యులు ఎవరు అనేది ప్రభుత్వం గుర్తించి భవిష్యత్తులో అలాంటి దుర్ఘటనలు జరగకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదాన్నరు.కావున వెంటనే జీవో నెంబర్ ఒకటి వెనక్కి తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు భాష శేఖరు, అయ్యప్ప శీన రాజేంద్రన్ ఏఐటీయూసీ నాయకులు నందకుమార్, ఖాదర్ బాషా, హేలుమలై, హరి అహ్మద్, యూనిస్, నాయకులు పాల్గొన్నారు.

వర్క్ బోర్డు కార్యదర్శికి ఘన సన్మానం



విశాలాంధ్ర - పలమనేరు : విజయవాడ నగరంలోనికే 9 టీవీ స్టూడియో నవ భూమి దినపత్రిక వారి సంయుక్త ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణానికి చెందిన వర్క్ బోర్డ్ కార్యదర్శి హాజీ ఎస్ మొహిద్దిన్ భాషను పిలిపించి శాలవా కప్పి ఘనంగా సన్మానిం చడం జరిగింది. అక్కడికి వచ్చిన స్టూడియో కు వచ్చిన చిత్తూరు జిల్లా మదనపల్లె మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా కూడా ఈ పదవి రావడం పై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శాలు వ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ వైయస్ఆర్సీపీలో ని నాయకులు కార్యకర్తలు ఈ పదవి రావడానికి సహకరించినందుకు వారందరికీ వర్క్ బోర్డు కార్యదర్శి అయినా హాజీ ఎస్ మొహిద్దిన్ భాష కృతజ్ఞతలు తెలియజేశారు.

రేపటి నుండి క్రీడా పోటీలు ప్రారంభం



విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నుండి క్రీడా పోటీలు ప్రారంభం అవుతుందని ప్రిన్సిపల్ మహమ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెంకటే గౌడ, మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విలేకరులతో మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా కరోనా ఉన్నందువలన క్రీడా పోటీలు నిర్వహించలేకపోయామని తెలిపారు. రేపటినుండి కోక్ వాలీబాల్ రన్నింగ్, ఫుట్బాల్, చెస్, వంటి ఆటల పోటీలు 6 నుండి 7వ తేదీ వరకు రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఉమ్మడి జిల్లాలోని 12 మహిళా పాలిటెక్నిక్ కళాశాల లోని విద్యార్థినిలు 200 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, కిరణ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనులను సందర్శించిన ఎంఈఓ



విశాలాంధ్ర - పలమనేరు : అన్ని యాజమాన్య పాఠశాలలో సమ్మేటివ్ అస్సెస్మెంట్ -1 ప్రకడ్బందీ గా నిర్వహించాలని ఎంఈఓ లీలారాణి సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అన్నియాజమాన్య పాఠశాలలో సమ్మేటివ్ అస్సెస్మెంట్ -1 ఎగ్జామ్స్ ప్రకడ్బంది గా నిర్వహించాలని తెలిపారు. జనవరి 4నుండి 7 వ తేదీ వరుకు ప్రైమరీ పాఠశాలకు 6 నుండి 10 తరగతి వరకు 4 వ తేది నుండి 10 తేదీ వరకు యథాతథంగా ఎగ్జామ్స్ జరుగుతాయని మార్పు ఏమిలేదని తెలిపారు. అనంతరం ఎంపీపీ ఎస్ గంటవూరు పాఠశాలను సందర్శించి 4,5 తరగతుల విద్యా ర్థుల ఇంగ్లీష్ పరీక్ష పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ లో భాగంగా పాఠశాల హెడమాస్టర్ సీఆ ర్పీలు పాల్గొన్నారు.అదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాడు నేడు పనులను పరిశీలిం చడం జరిగింది.పరీక్ష జరిగిన మూడు రోజుల లోపు కరెక్షన్ చేసి ఎఫ్ ఏ -1 ఎఫ్ ఏ -2 ఎస్ ఏ -ఏ మార్కులను ప్రోగ్రెస్ కార్డు అప్డేట్ చేసి విద్యార్థుల తల్లి తండ్రులకు అందజేయాలన్నారు. ఎస్ ఏ -1 డేట్ టైమింగ్స్ ఈ క్రింది విధముగా ఉన్నది.1 నుండి 10 తరగతులకు 4వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరుగుతాయి .హైస్కూల్స్ కి 6,8,10 తరగతులకి 9.30 నుండి12.45 ని" వర కు,7 నుండి 9 తరగతులకు 1:30 నుండి 4:45 వరకు.అదేవిధముగా 1 నుండి 5 తరగతులకు 10:00 నుండి 12:30 వరకు ఉంటుందన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే



విశాలాంధ్ర - పాలసముద్రం: భూ సమస్యలు తీర్చడమే రీ సర్వే ముఖ్య ఉద్దేశం అని ఆర్డిఓ రేణుక అన్నారు గురువారం నాడు సింహరాజపురంలో జరుగుతున్న రీ సర్వే ను ఆమె పరిశీలిం చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే చాలా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని దీని ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు అదే విధంగా ఇందులో ఎటువంటి అవకతవకలు జరగకూడదని అధికారులను ఆదేశించారు రైతులు కూడా భూమి దగ్గరుండి తమ భూమిని సర్వే చేయించుకోవాలన్నారు భూ యజమానులు మరణిస్తే వారి వాం సులు తగిన ఆధారాలు అధికారులకు సమర్పించి తమ భూమిని తమపై మార్పు చేసుకోవా లన్నా రు తరువాత సింహరాజపురం సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ బాబు వీఆర్వో తంగరాజ్ సర్వేరు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో పోటుబవన పనులు



విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం స్కంద పుష్కరిణి సమీపం కుమారగిరి వద్ద ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో దాతల సహాయంతో నిర్మిస్తున్న పోటు భవన పనులను ఆలయ అధ్యక్షులు కే కేశవరెడ్డి కమిటీ సభ్యులు గురువారం పరిశీలించారు. ఈ పనులు జరుగుతుండడంతో పలువురు భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

జిల్లా వ్యాప్తంగా 15,47,258 మంది ఓటర్లు

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ భాగంగా తుది ఓటర్ల జాబితా -2023ని జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ గురువారం విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18సంవ త్స రాలు నిండినవారు ఉంటే ఆన్లైన్లో ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 15,47,258 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు7,77,839, మంది, పురుషులు7,69,306, థర్డ్ జెండర్ 113,సర్వీస్ ఓటర్లు 3528 ఉన్నట్లు వివరించారుజిల్లాలోని పుంగనూరు నియోజవర్గంలో 1,17,171 మంది పురుష ఓటర్లు,1,19,223 మంది మహిళా ఓటర్లు,థర్డ్ జెండర్ 19 మంది,సర్వీస్ ఓటర్లు 404,నగరి నియో జక వర్గం లో 1,00,062 మంది పురుష ఓటర్లు, 1,04,152 మంది మహిళా ఓటర్లు థర్డ్ జెండర్లు 7 మంది, సర్వీస్ ఓటర్లు 144 మంది.జీడి నెల్లూరు నియోజకవర్గంలో 1,02,604 మంది పురుష ఓటర్లు, 1,02,249 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్లు 9 మంది,సర్వీస్ ఓటర్లు 499 మంది ఉన్నట్లు తెలిపారు.చిత్తూరు నియోజకవర్గంలో 99,436 మంది పురుష ఓటర్లు, 1,01,867 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్లు 45 మంది,సర్వీస్ ఓటర్లు 919 మంది ఉన్నారని,పూతలపట్టు నియోజకవర్గంలో 1,09,644 మంది పురుష ఓటర్లు, 1,10,196 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్లు 13 మంది,సర్వీస్ ఓటర్లు 1112 మంది,పలమనేరు నియోజకవర్గంలో1,29,067 మంది పురుష ఓటర్లు, 1,30,412 మంది మహిళా ఓటర్లు. సర్వీస్ ఓటర్లు 248, మంది,కుప్పం నియో జకవర్గంలో1,11,322 మంది పురుష ఓటర్లు, 1,09,740 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్ 20 మంది, సర్వీస్ ఓటర్లు 202 మంది ఉన్నట్లు తెలిపారు.

అర్హులైన 500 మందికి కొత్త పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో కొత్తగా మంజూరైన పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఇన్చార్జి ఎంపీడీవో రాజేశ్వరి గురువారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలికులు జింక చలపతి మూడ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి జిల్లా వైకాపా కార్యదర్శి చంద్ర రెడ్డి యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మండల పరిధిలో కొత్తగా మంజూరైన 311 పెన్షన్లను లబ్ధిదా రులకు పంపిణీచేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు కులమతాలకు అతీ తంగా నిజమైన అర్హులకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు గతంలో ఏనాడు కూడా మండలంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు మంజూరైన పాపాన పోలేదన్నారు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నారని పేదలకు కావాల్సిన అన్ని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్న ఏ ఒక్క పథకాన్ని ఆపకుండా అమలు చేస్తున్నారన్నారు పుంగ నూరు నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు కావలసిన మౌలిక వసతులు అన్నిటిని కల్పిస్తున్నామన్నారు గ్రామాల్లో ఎక్కడ వెళ్లిన కాలువలు రోడ్లు స్కూల్ బిల్డింగులు అంగన్వాడి బిల్డింగ్ లు నూతనంగా వెలుగు చూస్తున్నాయని పేర్కొన్నారు. నియోజవర్గ నూతన ప్రాజెక్టులను ఏర్పాటు చేసి తాగునీరు సాగునీరు అందించే విధంగా ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు గత పాలకుల సమయంలో మండలానికి 2000 పెన్షన్లు ఉండేవని మా ప్రభుత్వం వచ్చిన తర్వాత8000 పెన్షన్లు అర్హులుకు ఇస్తున్నామ న్నారు. మీ చల్లని దీవెనలతో మన జిల్లా పెద్దాయన మన శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రి కావడంతో మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు.అలాగే మున్సిపల్ పరిధిలో నూతనంగా మంజూరైన 179 పెన్షన్లను లబ్ధిదారులకు రాష్ట్ర జానపద కలల చైర్మన్ కొండవీటి నాగభూ షణంమున్సిపల్ చైర్మన్ హలీం భాష కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జయరాం రెడ్డి రామచంద్రారెడ్డి రాగానీ పల్లి బాబు రెడ్డి చెంగారెడ్డి రాజశేఖర్ రెడ్డివైస్ చైర్మన్లు వైస్ ఎంపీపీలు కౌన్సిలర్లు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కార్వేటినగరం : తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ దళిత నాయకుడు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయము విధితమే. గత 30 సంవత్సరాలుగా పార్టీ కోసం సేవలు చేసిన నాయకుడని, చిత్తూరు పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షు రాలు కే అరుణ, తెలుగు రైతు అధ్యక్షులు ఎన్ నాగేశ్వర రాజు, అన్నారు. శ్రీనివాసులు పిల్లలు చదువు కోసం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షులు ఎం చెంగల్రావ్ యాదవ్ ఉన్నారు. ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ఆశయం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పేదల సంక్షేమమే ప్రభుత్వ ఆశయమని టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ ఎంపీపీ సురేంద్ర రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశా రు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఎన్నికల హామీలను నెరవేర్చారని, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగ నూరు నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేయిస్తున్నరని అన్నారు. అనంతరం పుంగనూరు నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు జింక వెంకటా చలపతి అధ్యక్షతన గృహసారథులు బూత్ కమిటీ సమావేశం నిర్వహించి పార్టీ పరిస్థితి చర్చించి తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మంత్రి పిఏ ముని తుకారాం, కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి ,స్వచ్ఛ్ ఆంధ్ర డైరెక్టర్ ఎస్ .ఎస్ .రెడ్డి ప్రకాష్, ఏఎంసి ఉపాధ్యక్షుడు నాగరాజు ప్రసాద్ ,సర్పంచ్ ఎస్ .ఏ షుకూర్, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్ ,మంజుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఆలయాల అభివృద్ధికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం టీటీడీ ఆధీనంలో ఉంటున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఆవరణంలోని టీటీడీ కళ్యాణమండపంలో అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో ఆలయాల అభివృద్ధి పనులు పరుగులు తీస్తోందని తెలిపార కళ్యాణమండపం లో అదనపు గదులు, మరుగు దొడ్ల నిర్మాణానికి రూ. 38 లక్షలు టీటీడీ నుంచి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. అదే విధంగా స్కంధ పుష్కరిణీలో నీరాలి మండపం నిర్మాణానికి రూ. కోటీ 20 లక్షలు, అలాగే పుష్కరిణీ చుట్టూ పార్కు నిర్మాణానికి రూ. 40 లక్షలు మంజూరు చేయించిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అలాగే మంత్రి చొరవతో ఎండోమెంట్ శాఖ నుంచి కొటార్వేడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ఆగస్తీశ్వరస్వామి ఆలయ పునర్నిమాణానికి రూ. 92 లక్షలు మంజూరు చేయించిన ఘనత ఉప ముఖ్యమంత్రి నారాయ ణస్వామికే దక్కిందన్నారు. అనంతరం భూమి పూజా కార్యక్రమాలు చేపట్టి అదనపు గదుల నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రామిరెడ్డి, నాయకులు డిల్లిరెడ్డి. ధనశేఖర్ వర్మ, పలువురు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్లు పంపిణీ



విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలోని బాలకృష్ణాపురం పంచాయితీలో గురువారం నాడు కొత్తగా 9 మందికి మంజూరైన పెన్షన్లను స్థానిక సర్పంచ్ శిబా త్యాగరాజ్ పెన్షన్ దారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు 2750 కు పెంచారని అదేవిధంగా ప్రతి పథకాన్ని అమలు చేస్తూ పేద ప్రజల అభివృద్ధికి తోడ్పడుతున్నారని రాబోయే ఎన్నికల్లో కూడా పార్టీ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాగరాజు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

జగనన్న కాలనీల్లో మౌళిక వసతులు వేగవంతం చేయండి : డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు చేపడుతున్న జగనన్న కాలనీల్లో మౌళిక వసతులను వేగవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. గురువారం పద్మసర స్సు సమీపంలో నిర్మాణాలు చేసిన జగనన్న కాలనీని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి మానస పుత్రికగా నిలుస్తున్న జగనన్న కాలనీల్లో విద్యుత్, మురుగు నీటి కాలువలు, తాగు నీటి సౌకర్యాలు వంటి 'అన్ని రకాల మౌళిక వసతులు కల్పిం చాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు చేపట్టకొని వారికి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని, అలాంటి వారిని గుర్తించి మహిళా సంఘాల ద్వారా రూ. 60 వేలు వడ్డీ లేని రుణం అందించి నిరు పేదలు కూడా పక్కాగృ హాలు నిర్మాణం చేపట్టేలా చూడాలన్నారు. అనంతరం జగనన్న కాలనీలో నివాశాలు ఉంటున్న వారిని వసతు లపై అడిగి తెసుకున్నారు. దీంతో లబ్ధిదారులు పలువురు మాట్లాడుతూ సుమారు 15 సంవత్సరాల పాటు కాలువ గట్లపై గుడిశెలు వేసుకుని నివాశం ఉంటున్న మాకు ఇంటి స్థలం మంజురు చేసి పక్కాగృహం నిర్మా ణం చేసి ఆధుకున్న మా అన్నయ్య జగనన్నకు ఎప్పుడు రుణపడి ఉంటామని వారి ఆనందాన్ని మంత్రితో పంచుకున్నారు. పేదల అభివృద్ధి కోసమే నిత్యం పరితపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమేనని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మంత్రి వెంట ఎంపీపీ లతబాలాజీ , మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, పురంధర్, పలువురు వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే వైసీపీ లక్ష్యం

- పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

విశాలాంధ్ర - ఐరాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పూతల పట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ఐరాలమండలం, గుండ్లపల్లి రెవె న్యూ, వేద గిరి వారి పల్లి సచివాలయ పరిధిలోని చుక్క వారి పల్లి, చుక్క వారి పల్లి ఎస్టీ కాలనీ, దిగువ గుబల వారి పల్లి, అరుంధతి వాడ, ఎగువ గుబల వారి పల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం ప్రారంభించారు ఈ సందర్భంగా వేదగిరి వారి పల్లి పంచాయతీ సెక్రటరీ బేబీ, సర్పంచ్ రాజేంద్ర, వైఎస్ఆర్సిపి నాయకులు కొనతం చంద్రశేఖర్ , రెడ్డి ప్రకాష్ , ఎంపీటీసీ లోకేశ్వర్ రెడ్డి,గంగాధర్ నాయుడు, గజమాలతో ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు.గడపగడపకు వెళ్లి సమస్యల ను పరిష్కరిస్తూ మరియు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాల గురించి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ఎంపీపీ స్కూల్ ఈ. గుబలవారి పల్లి లో చదువుతున్న విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం గురించి ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఇంటి దగ్గర కంటే పాఠశాల నందు రుచికరమైన భోజనం పెడుతున్నారని చెప్పారు. అనంతరం మండల అధికారులు మరియు వేదగిరి వారి పల్లి సచివాల య సిబ్బందితో సమావేశం నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఈ సందర్భంగా అన్నారు. మండల కన్వీనర్ బుజిరెడ్డి, ఎంపీపీ మోహన్, వైస్ ఎంపీపీ నిత్య సురేష్ రెడ్డి, చిత్తూరు వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ధనచం ద్రారెడ్డి,ఎంపీడీవో నిర్మలాదేవి, తాహాసిల్దార్ సుశీల, ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి, ఏపీఎం ప్రభాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, సింగిల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి ,వైయస్ఆర్సీపీ నాయకులు 35 ఎర్లం పల్లి ఎంపీటీసీ లతా రాజేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,ఓబుల్ రెడ్డి, టిరిన్ రెడ్డి, రామచంద్ర,శేషాద్రి, సురేంద్ర రెడ్డి, నూతన ప్రసాద్ ,సదాశివ,పూతలపట్టు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు భార్గవ్ రెడ్డి, సేవాదళ్ ఐరాల అధ్యక్షులు బ్రహ్మ తేజ, మనీ,రాము, సంఘమిత్ర రాజశే ఖర్, ఉమాపతి, భరత్ సచివాలయ సిబ్బంది మరియు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల వారికి అభివృద్ధిలో పెద్దపీట: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వి. కోట : రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీటవేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడ అన్నారు. గురువారం మండల కేంద్రమైన వి.కోట మేజర్ పంచాయతీ పరిధిలోని భారత్ నగర్ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ నగర్, సాయిగార్డెన్ సిటీ ప్రాంతాల్లో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల పథకా ల్లోని సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో సక్రమంగా అందుతున్నాయా... అని అడిగి తెలుసు కుంటూ అందుతుంటే ఒక్కో ఇంటికి ఎన్ని పథకాల ద్వారా ఎంత డబ్బులు నేరుగా లబ్ధిదారులకు అందు తున్నాయో లబ్ధిదారుల ద్వారానే అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్మన్ జి. శ్రీనివాసులు ప్రజలతో మమేకమై ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదలైన అర్హులకు అందాల్సిన ప్రతి సంక్షేమ పథకం అందే వరకు ఎమ్మెల్యే నుండి వాలంటీర్ల వరకు ప్రతి ఇంటికి వచ్చి నేరుగా లబ్ధిదారులకు వాటిని అందించడమే గడప గడపకు ప్రభుత్వ లక్ష్యం గా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కె. యువరాజ్, వైస్ ఎంపిపిలు డా, తమీం ఖాన్, లక్ష్మణ్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ బాలగురునాద్, వి. కోట సర్పంచ్ తనయుడు వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, వి.కోట మేజర్ పంచాయతీ ఉప సర్పంచి అక్మల్, సింగిల్ విండో ఛైర్మన్లు దవనం భక్తవత్సలం, గోపిరెడ్డి, పలమనేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఎం. ఆర్. ఆంజనేయులు, వి.కోట ప్రభుత్వ కళాశాల అభివృద్ధి ఛైర్మన్ అమర్నాథ్, వార్డు సభ్యులు బీడా బాబు, ఇతర పంచాయతీల సర్పంచులు శ్రీనివాసులు, సుభాష్, దామోదర్, మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

ఆశా వర్కర్ల ప్రథమ మహాసభలు జయప్రదం చేయండి



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పుత్తూరులో ఈ నెల 10వ తేదీ జరగనున్న తిరుపతి జిల్లా ఆశా వర్కర్ల ప్రథమ మహాసభ జయప్రదం చేయాలని ఆ సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి. మోహన్ రెడ్డి, కోలా ప్రేమ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు గురువారం శ్రీకాళహస్తిలో గోడ పత్రికలు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆశా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాల న్నారు. పెండింగ్ లో ఉన్న టీఏ, డీఏలు విడుదల చేయాలన్నారు. లెప్రసీస్ అరియర్స్ ఇవ్వాలన్నారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండు చేశారు. పదవీ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆలోచన మానుకో కపోతే రానున్న కాలంలో ఈ ప్రభుత్వాన్ని దింపే వరకు ఏఐటీయూసీ అన్ని సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి జనమల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, తొట్టంబేడు కార్యదర్శి శీను తదితరులు పాల్గొన్నారు.

సాధువులకు దుప్పట్లు పంపిణీ



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: చలికాలం దృష్టిలో ఉంచుకుని శ్రీకాళహస్తిలోని శ్రీ స్వయంభు లింగ స్వామి ఆశ్రమంలో నిరాశ్రయులైన సాధువులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముక్క ంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట ఆశ్రమంలోని సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వయంభు లింగస్వామి ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. అనంతరం నిరు పేద సాధువులకు దుప్పట్లు పంపిణీ పంపిణీ చేశారు. స్వయంభు లింగస్వామి నిత్య అన్నదానం తో పాటు పేదలకు, నిరాశ్ర యులకు అండగా నిలవడం అభినందనీయమని ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీని వాసులు అన్నారు. మానవునిలో మాధవుని చూస్తూ తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్వయంభు లింగస్వామి సేవలు నిరూపమానమని అంజూరు శ్రీనివాసులు కొనియాడారు. మనం చేసే సేవలే సర్వేశ్వరు నిమోక్షానుగ్రహంలభించడానికి మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సాధువులు, భక్తులు పాల్గొన్నారు.

చారిత్రాత్మక ఘట్టం.. రూ.2,750 పెన్షన్ కానుక : ఎంపీపీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్రంలో ప్రతి అవ్వా, తాతకు దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక మొత్తంలో రూ.రూ. 2,750 పెన్షన్ కానుకను అందజేస్తూ చారిత్రాత్మక ఘట్టానికి సీఎం జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తిరుచానూరు ప్రాథమి కోన్న త పాఠశాల వేదికగా మండల పరిధిలో పెన్షన్ ల పంపిణీ కార్యక్రమాన్ని చేప ట్టారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ మోహిత్ రెడ్డి అవ్వ, తాతలు, వికలాంగులకు వైఎస్సార్ పెన్షన్ కానుకలను అందజేశారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుపతి రూరల్ మండల పరిధిలో 15,156 మందికి ఒక్కొక్కరికీ రూ.2,750 చొప్పున పెరిగిన పెన్షన్ రూ.4.17 కోట్లు పంపిణీ చేపట్టినట్లు వెల్లడించారు. సీఎం జగన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సైతం ప్రజలతో మమేకమవుతూ చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రజలు సైతం వైఎస్సార్ పార్టీ వెంట నడుస్తున్నారని తెలియజేశారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ లు విడదల మాధవ రెడ్డి, యశోద, ఎంపిడివో వెంకట నారాయణ, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

జీవోనెం 1 రద్దుచేయాలి

విశాలాంధ్ర -యర్రావారిపాళ్యం: యర్రావారిపాళెం మండలంలో మండల తెలుగు దేశంపార్టీ ఆద్వర్యంలో కుప్పంలో చంద్రబాబు నాయుడు పర్యటనకు ప్రభుత్వం ఆంక్షలు పెట్టినందుకు నిరసనగా బ్రీటీష్ కాలం నాటి చట్టాలను తీసుకొచ్చి ప్రజాస్వామ్య దేశంలో సభలు సమావేశాలకు ఆంక్షలు పెట్టడాన్ని నిరసిస్తూ జీవో నెం 1 వెంటనే రద్దుచేయాలని కోరుతూ కళ్ళకు నల్లరిబ్బన్లతో అంబేద్కర్ కు వినతిపత్రం ఇస్తూ జీవోనెం 1 ప్రతులను తగలబెట్టడం జరిగింది. ఈకార్య క్రమంలో మండల పార్టి అధ్యక్షులు దేశి రెడ్డి రఘునాథ ప్రధానకార్యదర్శి మహేష్ పార్లమెంట్ కార్యదర్శి అన్నాసముద్రం మదు వేణుగోపాల్ నాయుడు సిద్దకుమార్ చిన్నపరెడ్డి వెంకటరత్నం బాల కేశవనాయుడు జైపాల్ రెడ్డి పురుషోత్తం రెడ్డి కొమ్మక లక్ష్మిదేవి కుంభానాగరాజ వెంకటశివరామిరెడ్డి అశోక్ రెడ్డి హరిచ్చంద్ర మురళి రామ చంద్రయ్య నవీన్ మనోహర్ నాయుడు శివ సుధాకర్ నాయక్ పల్లెపాగు నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమబోర్డుసాధనే లక్ష్యంగా హమాలీ యూనియన్ పోరాటం

- రాష్ట్ర మూడవ మహాసభల కరపత్రాన్ని విడుదల చేసిన నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి: హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర మూడవ మహాసభలు తిరుపతి నగరంలో జనవరి 29 .30.31 తేదీల్లో మూడు రోజులపాటు జరుగనున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్ష కార్యదర్శులు కే రాధాకృష్ణ, ఎన్ డి రవిలు తెలియజేశారు .ఈరోజు గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో. తిరుపతి బైరాగిపట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్ లో.మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం పి.మురళి అధ్యక్షులు కే రాధాకృష్ణ .ప్రధాన కార్యదర్శి ఎన్‌డి.రవి లు .మాట్లాడుతూ రాష్ట్రంలో హమాలీల పాత్ర .దేశ అభి వృద్ధిలో చాలా కీలకమైందని అలాంటి హమాలీల పట్ల కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని. ఇప్పటికే ఏఐటియుసి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని ప్రధానంగా మూడవ మహాసభల లో. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రథమ కర్తవ్యం గా మహాసభలు నిర్వహిస్తున్నట్లు..ఈసంక్షేమబోర్డులో హమాలీ కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం ..ఉచిత ప్రయాణ సౌకర్యం.. ఈఎస్ఐ .పిఎఫ్ సౌకర్యం.. ప్రమాద బీమా సౌకర్యం ..ఉండే విధమైన సంక్షేమ చట్టం సాధన కోసం తిరుపతిలో శంఖారా వాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీ యూనియన్ రాష్ట్ర మహాసభ పూరిం చనుందని ఈ మహాసభలకు 29వ తేదీన వేలాది మంది.. రాష్ట్రంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులందరూ పాల్గొంటారని ఈ మహాసభలను జయప్రదం చేయాలి అని వారు కోరారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో నాయకులు జె విశ్వనాథ్ నదియా ఉదయ్‌కుమార్ శ్రీరాములు ఎం శివ కేవైరాజా రామకృష్ణ బాబు, మునికృష్ణ,నాగరాజు,గణేష్,కృష్ణయ్య,సింగిల్‌సారథి,జనార్ధన్ ,ఎపి బాల,పాల్గొన్నారు.

సంప్రదాయాలను భావితరాలకు అందించడమే లక్ష్యం

- ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్

విశాలాంధ్ర - గూడూరు : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ ధనుంజయ తెలిపారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో నెల్లూరుకు చెందిన చిన్మయ మిషన్ అధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీ ల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల రంగవల్లులు తీర్చి దిద్దారు. అనేక సందే శాలతో కూడిన రంగవల్లులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ దనుంజయ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముగ్గుల పోటీలను నిర్వహణతో విద్యార్థినులలోని సృజనాత్మకత ప్రదర్శించేందుకు ఉపయోగపడు తుందన్నారు. 700 మందికి పైగా విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొనడం ఆనం దంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో చిన్మయమిషన్ కార్యదర్శి ఈ రాంప్రసాద్, వేణుమాధవ్, రాజయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

తూర్పుకనుపూరు హూండీ లెక్కింపు

విశాలాంధ్ర - చిల్లకూరు: తూర్పుకనుపూరు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానమందు గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి కే. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారికి గత 2 నెలల 20రోజుల్లో హుండీలలో వేసి అమ్మ వారికి సమర్పించిన నగదు కానుకలను లెక్కింపులు జరపగా 8 లక్షలా 43 వేల 271 రూపాయలు లభించిందని ఆలయ ఇన్సెపెక్టర్ శ్రీలత తెలిపారు. ఈ హుండీలెక్కింపు కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ వేమారెడ్డి మురళీ మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వల్లివేడు బసపాలెంలోఇదేం కర్మ

విశాలాంధ్ర -వెంకటగిరి: మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జి గంగోటి నాగేశ్వరావు గారి సూచనలమేరకు మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్ర మౌళి రెడ్డి అద్వర్యంలో వెంకటగిరి మండలం వల్లివేడు పంచాయతీ బుస్సపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పప్పు చంద్రమౌళి రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఇదేమి కర్మ కార్యక్రమంపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యల పై మాట్లాడినారు.ఈ కార్యక్రమంలోని మండల కమిటీ సభ్యులు, మండల అనుబంధ కమిటీ సభ్యులు, పార్లమెంట్ నాయకులు, పార్లమెంట్ అనుబంధ నాయకులు, యూనిట్ ఇంచార్జీలు, గ్రామ పార్టీ నాయకులు మరియు తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చీకటి జీవో నెంబర్ 1ను వెంటనే ఉపసంహరించుకోవాలి

రాష్ట్రంలో అప్రజాస్వామిక చర్యలు మానుకోవాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మురళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతిపక్ష పార్టీల గొంతును నొక్కాలని బ్రిటీష్ కాలం నాటి 1861 పోలీసు యాక్టు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబరు:1ని తీసుకురావడం దుర్మార్గమని... ఈ ఉత్తర్వులు ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండు చేశారు. శ్రీకాళహస్తి నియోజక వర్గ సమితి సభ్యుల సమావేశం గురువారం మించల శివ కుమార్ అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 19లోని భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను హరించే విధంగా తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనమన్నారు. ఇతర రాజకీయ పార్టీల కార్యక్రమాలను అడ్డుకుంటూ తమ వైసీపీ మినహా ఏ రాజకీయ పార్టీలు సభలు, సమా వేశాలు నిర్వహించరాదని కర్కశంగా ఆంక్షలు విధించడం సరైనది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబరు:1ని రద్దు చేసేవరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లా పార్టీ తీసుకున్న నిర్ణయాలను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. భారత రాజ్యాంగం కల్పించిని భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం అరాచకం పాలన చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇతర రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఎటువంటి నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, సభలు నిర్వహించకూడదని ఆంక్షలు విధిస్తూ తీసుకువచ్చిన జీవోను తక్షణం ఉప సంహరిం చుకోవాలని డిమాండు చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు .ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య , ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, ఏరియా సమితి సభ్యులు జె . తులసీ రాజన్ , మించలశివకుమార్,మల్లికార్జున,జే వీ చలపతి, గోపి , మోహన్ రెడ్డి , రుద్రపాకు శ్రీనివాసులు, కార్తీక్ , తదితరులు పాల్గొన్నారు.

యూసీసీని ఉపసంహరించుకోవాలి: ఐక్యవేదిక

విశాలాంధ్ర - గూడూరు : యూనిఫామ్ సివిల్ కోడ్ ను ఉపసంహరించుకోవాలని భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులు మగ్దూమ్, జమాలుల్లా, నాశిన భాస్కర్ గౌడ్, అన్వర్ బాషా తదితరులు మాట్లాడుతూ గత నెల పదవ తేదీన రాజ్య సభలో రాజస్థాన్ ఎంపీ డాక్టర్ కిరోడిలాల్ మీనా యూనిఫామ్ సివిల్ కోడ్ పేరుతో ప్రయివేటు బిల్లు ప్రవేశ పెట్టారన్నారు. విభిన్న జాతులు, మతాలు, సంస్కృతి, సాంప్రదాయాలతో విరాజిల్లుతున్న ఏకైక దేశం భారతదేశమన్నారు. ఈ బిల్లు అత్యంత ప్రమాదకరమైందన్నారు. బాబ్రీ మశీదు పేరుతో దేశంలో మత విద్వేషాలను పెంచి బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్, ప్రస్తుతం యూనిపామ్ సివిల్ కోడ్ ఎన్నికలలో లబ్దికోసమేనన్నారు.కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. యూసీసీని వెంటనే ఉపసంహరించని పక్షంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలకు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. ఐక్యవేదిక నాయకులు జీ. శశికుమార్, షేక్ కాలేషా మాట్లాడుతూ దేశంలో ప్రాంతాల వారీగా దళితులు, మైనారిటీలలో బీజేపీ చిచ్చుపెట్టి విద్వేషాలను రెచ్చగొడుతోందన్నారు. కర్నాటకలో హిజాబ్, హైదరాబాద్ లో మత ఘర్షణలు దీనికి ప్రత్యక్ష సాక్షాలన్నారు. మైనారిటీలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఫెలోషిప్, నేషనల్ స్కాలర్ షిప్ లను కేంద్రం రద్దు చేయడం దారుణమన్నారు. సచార్ కమిటీ నివేదిక మేరకు దేశంలో మైనారిటీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎస్సీల కంటే వెనుకబడి ఉన్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని మైనారిటీల అభ్యున్నతికి కృషి చేయాల్సిన ప్రభుత్వం మైనారిటీల హక్కులకు కాలరాయడమే విధిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు మగ్దూమ్, జమాలుల్లా, అన్వర్ బాష, భాస్కర్ గౌడ్, శశికుమార్, కాలేషా, అల్తాఫ్, బీఎస్ఎన్ఎల్ యస్థాని భాయ్, షేక్. షబ్బీర్, షేక్. యస్థాని, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

నోరు అదుపులో పెట్టుకో వర్మా



- రామ్ గోపాల్ వర్మకు తాతపూడి హెచ్చరిక

విశాలాంధ్ర - గూడూరు : ఆడవాళ్ళ కాళ్లు నాకే నువ్వా మా చంద్రబాబును విమర్శించేది, నోరు అదుపులో పెట్టుకో అంటూ ప్రముఖ డైరెక్టర్ రాంగోపాల్ వర్మను టీడీపీ తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం ఆయన గూడూరులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సినిమా డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ విమర్శించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈసారి తప్పుగా ఏదైనా మాట్లాడితే జనాల మధ్యలో కూడా తిరగలేవని ఘాటుగా వ్యాఖ్యానించారు.

జీవో నెంబరు:1ని వెంటనే రద్దు చేయాలి: టీడీపీ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రజల ప్రాథమిక హక్కును కాలరాస్తూ జగన్ సర్కారు తీసుకువచ్చిన జీవో నంబరు:1ని వెంటనే రద్దు చేయాలని డిమాండు చేస్తూ శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం కూడలిలో గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన తెలియచేశారు. కాసరం రమేష్, వజ్రం కిషోర్ మరో టీడీపీ నేత తమ ఎదపై జీవో నంబరు:1ని రద్దు చేయాలని రాసుకున్నారు. నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండు చేస్తూ జగన్ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడుతూ... జీవో నంబరు:1 జగన్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమనన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగి పోతుండటంతో జగన్ కు అసహనం పెరిగి పోయి నల్ల చట్టాలను అమల్లోకి తెస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శులు గుమ్మడిపూడి దశరథాచారి, రెడ్డివారి గురవారెడ్డి, ఆ పార్టీ నేతలు కంఠా రమేష్, కాసరం రమేష్, వజ్రం కిషోర్, గాలి మురళీనాయుడు, షాకీరాలీ, మిన్నల రవి, పోలూరు శ్రీనివాసులురెడ్డి, మునిరాజాయాదవ్, ఉమేష్ రావు, ఆర్ముగం, అస్మత్, జిలానీ బాషా, బషీర్, యాదగిరి, గోపి, మణి, నెమళ్లూరు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

విశ్వంలో ఉచిత సైనిక్ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి స్థానిక వరదరాజ నగర్ లోని విశ్వం విద్యా సంస్థలలో ఈ నెల 6వ తారీఖున శుక్రవారం ఉదయం 9:00 గంటలకు ఉచిత సైనిక్ మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు విశ్వం విద్యాసంస్థల అధినేత మరియూ కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి తెలియజేశారు. 6 మరియు 9వ తరగతి ప్రవేశానికి జాతీయ స్థాయిలో జనవరి 8వ తేదీన నిర్వహించు ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈ నమూనా పరీక్ష ద్వారా విద్యార్థులు ప్రధాన పరీక్షకు సంసిద్ధం కావడంతో పాటు సబ్జెక్ట్ పరంగా లోపాలను సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ నమూనా పరీక్షకు ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించిన అవసరం లేదన్నారు, నమూనా పరీక్షకు హాజరయే విద్యార్థులు హాల్ టికెట్ (అడ్మిట్ కార్డ్) జిరాక్స్ కాపీని వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం 9399976999, 8688888802 / 03 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

ప్రతి భూమి రిజిస్ట్రేషన్ అయి ఉండాలి: సబ్ రిజిస్టర్ శోభ



విశాలాంధ్ర - పెళ్లకూరు :మండలంలోని బంగారం పేట పంచాయతీ నందు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ రిజిస్టర్ శోభ హాజరయ్యారు. మీరు ప్రతి భూమి ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శోభ తెలియజేయడం జరిగింది. బైకు కొన్నప్పుడు మాత్రం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకుంటారు లక్ష రూపా యలు చేసే బైక్కు మాత్రం రిజిస్ట్రేషన్ చేసుకుంటారు కోట్ల రూపాయలు రిలీజ్ చేసే భూమిని మాత్రం రిజిస్ట్రేషన్ ఎందుకు చేసుకోవాలని శోభ తెలియపరిచారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ ప్రతి నెంబర్ను ఇంటి స్థలాన్ని రిజిస్టర్ చేసుకోవాలి భవిష్యత్తు తరాల వారికి ఇది ఉపయోగపడుతుందని శోభ తెలియజేశారు. ఈకార్యక్రమంలోసర్పంచ్ దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి, వీఆర్వో రవిచంద్ర, పంచాయతీ సెక్రెటరీ యాసీన్, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

రైతు భరోసా కేంద్రాలను పరిశీలించిన తమిళనాడు అధికారులు



విశాలాంధ్ర - పెళ్లకూరు: తమిళనాడు ప్రభుత్వం నుండి సచివాలయ ప్రభుత్వ పరిశీలకు ముఖ్యమంత్రి కార్యాల నుండి పెళ్లకూరు రైతు భరోసా కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు సరఫరా విత్తనాల సరఫరా పంట నమోద వ్యవసాయ యాంత్రీకరణ ధాన్యం కొనుగోలు రైతు భరోసా సలహా మండలి మరియు పశు సంవర్ధక శాఖవారి పథకాలను గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. రైతు భరోసా భవనము నమోనా మరియు సేవాలకు సంతృప్తి చెందడం జరిగింది అని తెలియజేశారు. రైతులు ఆర్బికే సేవలను గురించి అడిగి ఇంకా ఏమి కావాలని అడగగా వారు వ్యక్తిగతంగా రైతుపై పనిముట్లు గోధుమలు సూర్పిడి కళాయిలు డ్రాయర్స్ కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ప్రభుత్వం సీఎం ఓ ఆఫీసు నుండి ముగ్గురు పరిశీకులు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం నుండి ఏ డి ఏ ధనుంజయ రెడ్డి ,మండల సేవా వ్యవసాయ అధికారులు సులూరుపేట కవిత ,నాయుడుపేట గణేష్, మండలం ఏవో ప్రవీణ ,విఏలు అనూష భాను, అశోక్ రైతులు రఘునాథ నాయుడు ,మోహన్ రెడ్డి, రమణారెడ్డి, ముని రాజా, గోపాల్, సతీష్ రెడ్డి, త్రివిక్రమ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్ పంపిణీ చేసిన ఎన్‌డిసిసిబి చైర్మన్

విశాలాంధ్ర, - పెళ్లకూరు: మండలంలోని కొత్త పెన్షన్లు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ముఖ్య అతిథులుగా ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. పెళ్లకూరు మండలంలో 1, 51,68 వేల రూపాయలు ప్రతి నెల టెన్షన్ అమౌంటు ఇవ్వడం జరుగుతుంది. మండలంలో మొత్తం 5404మందికి పెన్షన్లు జారీ చేయడం జరిగింది. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో అవ్వ తాతల యొక్క కష్టం చూసి పెన్షన్ పెంపుదలకు ప్రతినెల 250 రూపాయలు చొప్పున 3000 రూపాయల చేసే బాధ్యత నా మీద ఉన్నదని ఆ హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ ప్రకారం సంవత్సరం 250 రూపాయలు పెంచుకుంటూ మూడు వేల రూపాయలు చేసి మళ్లీ ఎలక్షన్ ఓటు అడగడానికి వస్తానని జగన్మోహన్ రెడ్డి తెలియజేశారని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి నన్ను ప్రిస్కిల్ల, ఎంపీడీవో సురేష్ బాబు, డిటి శ్రీనివాసులు, లింగం నాయుడు, మట్టిపాటి చెంగయ్య, ఎల్లు మోహన్, అధికారులు, పెన్షన్ దారులు పాల్గొనడం జరిగింది.

సంపత్‌కుమార్ కుటుంబ సభ్యులకు బొజ్జల బృందమ్మ పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దివంగత తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నేత సంపత్ కుమార్ సతీమణి ఊహను, వారి కుటుంబ సభ్యులను గురువారం బొజ్జల బృందమ్మ పరామర్శించారు. తాను అప్పు ఇచ్చిన వారు తిరిగి చెల్లించక పోవడం... అంతేగా కుండా వారే దాడి చేయించడంతో సంపత్ కుమా ర్ ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బొజ్జల బృందమ్మ వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సంపత్ కుమార్ ఆత్మహత్య ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహి ళలు సుమతమ్మ, దుర్గ, కుమారి, శ్రీలక్ష్మి, జయశ్రీ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులను తరిమి కొట్టండి

-గాలి మురళీనాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: భూ కబ్జాదారులను తరిమి కొట్టాలని తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం తొట్టంబేడు మండలం రామచంద్రాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. గాలి మురళీనాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చాక తొట్టంబేడు మండలంలో భూ కబ్జాలు పెరిగి పోయాయన్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని మురళీనాయుడు ఆరోపించారు. పేదల భూములు ఆన్ లైన్ లో మార్చి వేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు జరుగుతున్నప్పటికీ వాటిని తొలగించకుండా అధికారులు వంత పాడటం విమర్శలకు తావి స్తోందన్నారు. ముఖ్యంగా రామచంద్రాపురం, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందన్నారు. పేదలకు తెలుగుదేశం హయాంలో ఇచ్చిన పింఛన్లు కూడా నోటీసులు ఇచ్చి తీసివే యడం బాధాకరమన్నారు. రామచంద్రాపురంలో హరిజనులు, గిరిజనులు కూలికి పోతే పూట గడవా ల్సిన పరిస్థితి అన్నారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా సాహెబ్, గుర్రాల మభాషా, సుబ్రహ్మణ్యం, రహంతుల్లా, రమేష్, రోజా, సత్య, కన్నెమ్మ, షాకీర్, మస్తానీ, గోవిందమ్మ, షబీనా, ఆశ తదితరులు పాల్గొన్నారు.

రాపిడ్ బైక్ నిషేధించాలి

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక బైరాగి పట్టిన సిపిఐ కార్యాలయము నందు రాపిడ్ బైక్ నిషే ధించాలని ఆటో డ్రైవర్లసమావేశంజరిగినది.ఈసమావేశానికి ముఖ్య అతిదిగా హాజరైన తిరుపతి జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి ఎన్ శివ మాట్లాడుతూ ఇప్పటికే కరోనా లాక్ డౌన్ వలన తీవ్రంగా నష్టపోయిన ఆటో కార్మికులు ఇప్పుడిప్పుడే నెమ్మదిగా కో లు కుంటూ ఉండగా మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో రాపిడ్ కార్పొరేట్ కంపెనీ బైకులను తీసుకొచ్చి బైక్ ఉన్నవాళ్లు ఎవరైనా ఫర్ టైం గా రాపిడ్ బైక్ పై తక్కువ ఖర్చుతో మనుషులను గమ్యస్థానాలకు చేర్చుతూ ఉన్నారు ఒకపక్క చదువుకొని ఉద్యోగాలు లేక వేల లక్షల కుటుంబాలు స్వయం ఉపాధి రంగాలైన ఆటో టాక్సీ డ్రైవర్లగా అప్పులు చేసి వాహనాలు కొనుక్కొని కుటుంబాలను పోషించుకుంటూ ఉండగా కరోనా రావడంతో ఈఎంఐ కట్టలేక ఎక్కువ శాతం వాహనాలు ఫైనాన్సర్లు తీసుకెళ్లిపోయారు చేసేది లేక ఓనర్లు కాస్త డ్రైవర్లుగా ఇప్పుడిప్పుడే కోరుకుంటున్నారు ఇదే అదునుగా మీకు ఫర్ టైం జాబులు ఇస్తాం బైక్ ఉంటే చాలని రాపిడ్ కంపెనీ ఆటో డ్రైవర్ల పాలిట ఎమపాశంగా మారుతుంది దిక్కు తోచక ఆటో డ్రైవర్లు బ్రతుకు తెరువు బై ఆశలు సన్నగిల్లుతున్నాయి ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం ఈ రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను రాపిడును రద్దుచేసి కాపాడాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లను చైతన్య పరిచి ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ కలాం సురేష్. ఎం వెంకటేష్. ప్రమీల.విజయ్‌కుమార్.తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికలకు మూలం గ్రామసభలు : సర్పంచ్

విశాలాంధ్ర - ఏర్పేడు: ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహన ప్రియ ఆధ్వర్యంలో గురువారం ఉదయం గ్రామాభివృద్ధి ప్రణాళిక గ్రామసభ నిర్వహించడమైనది.ఈ సంద ర్భంగా గ్రామస్తులు గ్రామంలో స్మశానము పంట కాలువలు కొన్ని వీధులలో సిమెంట్ రోడ్లను మురుగుకాలవలు సమస్యలను ముఖ్యమైనవిగా భావించి పరిష్కారం చూపమన్నారు. అందుకు సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు కోరిన ప్రకారం అధికారులతో సంప్రదించి సాధ్యాసాధ్యాలు పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపుతామని గ్రామంలో ఏ సమస్యలున్నా తెలియపరిచిన వీలైనంత మేరకు త్వరగా పరిష్కరిస్తానని గ్రామాభివృద్ధే నాధ్యేయమని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గౌరి గ్రామ సచివాలయ కన్వీనరు శ్రీమంతుల రామయ్యాచారి పంచాయితీ కార్యదర్శి షపీవుల్లా సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

నాగలాపురానికి తరలనున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం

- తరలింపుపై నేడో,మాపో వెలువడనున్న ఉత్తర్వులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాన్ని నాగలాపురంకి తరలించ నున్నారు.ఈ మేరకు ఉత్తర్వులు నేడో మాపో వెలువడనున్నట్టు సమాచారం.అక్రమ మద్యం తయా రీ,రవాణా,మాదక ద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా 1975లో నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు.అప్పటినుంచి అక్రమ మద్యం తరలింపు,వాటి త యారీ కేంద్రాలపై దాడులు నిర్వహిస్తూ అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తున్న విషయం తెలిసిందే.అయితే ప్రస్తుత ప్రభుత్వం మద్యం దుకాణాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే బేవరేజ్ కార్పొరేషన్కు అపగించారు.ఈ నేపథ్యంలోనే ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాల యాన్ని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంగా మార్చడం జరిగింది.అయితే గత నాలుగు దశాబ్దాలుగా ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయం(ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం) అద్దె భవనంలో కొనసాగు తోంది.కానీ భవనం యజమానికి సక్రమంగా అద్దె చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోవడంతో దీనిపై వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ఏడాది క్రితమే భవనం యజమాని అద్దె చెల్లించాలని ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు.దీంతో ఏకంగా ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాన్ని నాగలాపురం తరలించడానికి ఎన్ఫోర్స్మెంట్ ఉన్నత అధికారులు రంగం సిద్ధం చేశారు. అయితే నాగలాపురం, పిచ్చటూరు, వరదయ్యపాలెం, సత్యవేడు మండలాలకు సంబంధించి అక్రమ మద్యం తయారీ, రవాణా కాకుండా చూడాల్సి ఉంది.కానీ ప్రస్తుతం ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయాన్ని నాగలాపురం తరలించడానికి దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలుస్తోంది.అయితే నియోజకవర్గ కేంద్రం సత్యవేడులో నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాన్ని గుట్టు చప్పుడు కాకుండా తరలించడంపై విమర్శలు వెలుగుతున్నాయి.దీనిపై తిరుపతి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపర్డెంట్ శ్రీనివాసరావును వివరణ కోరగా సత్యవేడు ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయాన్ని నాగలాపురం తరలించడం వాస్తవమేనని స్పష్టం చేశారు.దీనిపై త్వరలో ఉత్తర్వులు వెలువడుతుం దన్నారు.ఇప్పటికైనా దీనిపై సంబంధిత ప్రజాప్రతినిధులు స్పందించి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయం సత్యవేడులో యధావిధిగా కొనసాగేటట్టు చూడాలని స్థానికుల పలువురు కోరుతున్నారు.

వాంటెడ్ స్మగ్లింగ్ బ్రదర్స్ అరెస్ట్

ఇద్దరిపై 89కేసులు నమోదు

31ఎర్రచందనం దుంగలతో పాటు కారు స్వాధీనం

విశాలాంధ్ర - తిరుపతి: వివిధ జిల్లాల్లో దాదాపు 89కేసులు ఉన్న వాంటెడ్ స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి తెలిపారు. వీరి నుంచి 31ఎర్రచందనం దుంగలు, ఆరు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ వీరిద్దరిని కడప జిల్లా చాపాడు మండలానికి చెందిన షేక్ చెంపతిలాల్ బాషా (36), షేక్ చంపతి జాకీయర్ (27)లుగా గుర్తించినట్లు తెలిపారు. వీరిద్దరూ సోదరులని, వీరు గత కొన్ని సంవత్సరాలుగా ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు తెలిపారు. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలిపారు. వీరి కోసం కొంతకాలంగా చేపట్టిన వ్యూహం ప్రకారం అరెస్టు చేసినట్లు తెలిపారు. డీఐజీ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్పీ చక్రవర్తి అద్వర్యంలో సీఐ రామకృష్ణ, ఆర్ ఐ చిరంజీవులు టీమ్ ఏర్పేడు సమీపంలోని కృష్ణాపురం, మల్లెమడుగు, కరకంబాడి ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టారు. కరకంబాడి ఫారెస్ట్ బీట్ అమర్ రాజా ఫాక్టరీ విన్లియో కంపెనీ వద్ద కారుతో నిలబడి ఉన్న గమనించారు. వీరిని సమీపించడంతో పారిపోవడానికి ప్రయత్నించారు. ఆర్ఎస్ఐ రాఘవేంద్ర మరికొంత మంది పోలీసులు చుట్టుముట్టి పట్టుకోగలిగారు. వీరిని అంతర్రాష్ట్ర స్మగ్లర్లుగా గుర్తించారు. వీరి నుంచి 31ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకున్నారు. కారులో పోలీసు యూనిఫాంను కూడ కనుగొన్నారు. వీరు పోలీసు యూనిఫాం వేసుకుని స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను హైజాక్ చేసి, ఇతర రాష్ట్రాలకు అమ్మేవారని తెలిపారు. 31ఎర్రచందనం దుంగలు విలువ రూ.20లక్షలు ఉంటుందని తెలి పారు. సమావేశంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐలు చంద్రశేఖర్, బాలకృష్ణ, రామకృష్ణ, ఎఫ్ఆర్వోలు, ఎస్ఐ పాల్గొన్నారు. ఆపరేషన్ లో పాల్గొన్న వారికి ఎస్పీ రివార్డులు ప్రకటించారు.

In the Court of V Additional District Judge: Tirupati
I.A.No. 298/2022,
O.S.No. 84/2017
A.Soundar Naidu
...Plaintiff/Petitioner
VS
P.Surendranath (Died) & Others
...Defendants/Respondents
Notice to The Respondent No.2
J.Chinakrishnama Naidu S/o Sankaraiah, Residing at D.No. 18-2-262/A, Abbanna Colony, Ashok Nagar, Tirupati, Tirupati District.
Sir
In the above I.A. you are respondent No.2. The above I.A is posted for your appearance on 27.01.2023. If you fail to appear before the aboe court on that day by 10.30 am., either in person or through advocate, the matter will be proceeded in your absence.
Hearing Date: 27.01.2023
K.KRANTHI CHAITANYA
PANGA RAVINDER
Advocates, Tirupati

In the Court of the V Additional District Judge of Tirupati
E.A.No. 315/2022, E.P.No. 20/2014,
O.S.No. 114/2011
Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati Branch represented by its Manager/Foreman
...Decree Holder
V/s
S.Narayana Naidu & Others
...Judgement Debtors
Legal Heir Notice to Rspondents 7 to 9
R7) S.Lakshmi W/o Late S.Narayana Naidu, D.No.3-102/11, Thummalagunta Village & Post, Tirupati Rural, CTR Dist. Now: Tirupati Dist.
R8) S.Tejesh, S/o Late S.Narayana Naidu, D.No.3-102/11, Thummalagunta Village & Post, Tirupati Rural, CTR Dist., Now: Tirupati Dist.
R9) S.Pratap S/o Late S.Narayana Naidu, D.No.3-102/11, Thummalagunta Village & Pos t, Tirupati Rural, CTR Dist. Now: Tirupati Dist.
Please take Legal Heir notice that the above E.P. is posted to 31.01.2023 for your appearance before the above said Honourable Court at 10.30 A.M., either in Person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absense, as exparte.
Hg Date: 31.01.2023
K.RAMESH BABU
Advocate, Tirupati. Cell: 94400 95932